విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఉపాధి హామీలో ఎస్‌సి, ఎస్‌టిలకు ఎక్కువ పని దినాల కల్పనకు కృషి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఉపాధి హామీ పథకంలో జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు ఎక్కువగా పని దినాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని కలెక్టర్ ఎం హరి నారాయణన్ సిఎస్‌కు వివారించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సిఎస్ జవహర్ రెడ్డి సచివాలయం నుండి వివిధ శాఖల ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శులతో కలిసి జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . మహిళా శిశు సంక్షేమం, రెవెన్యూ, విద్య, భూ సేకరణ, ఉపాధి హామీ, హౌసింగ్ ,జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై సి ఎస్ సమీక్ష చేశారు. జిల్లాలో 67 లక్షల పని దినాలు కల్పించాల్సి ఉండగా 72 లక్షల పది దినాలు కల్పించి రాష్ట్రంలో జిల్లా రెండవ స్థానంలో ఉండటం పట్ల, గత 15 రోజుల్లో ఎస్సీ ఎస్టీలకు ఉపాధి హామీ పథకంలో ఎక్కువ పని దినాలు కల్పించి మంచి ప్రగతి సాధించడం పట్ల పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంతృప్తి వ్యక్తం చేశారు.. గృహ నిర్మాణ పనులను సమీక్ష చేస్తూ పట్టణ గృహ నిర్మాణంలో కూడా జిల్లా ప్రగతి సాధిస్తున్నదని గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వెల్లడిం చారు. వర్షాకాలం ప్రారంభమైన వెంటనే రోడ్ల ప్రక్కన, కాలువ గట్లపై మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామనీ కార్యదర్శికి వివరించారు. చుక్కల భూములను 22 ఏ నుండి తొలగించడానికి ఇప్పటికే చర్యలు తీసుకున్నా మన్నారు. జగనన్న పాల వెల్లువ కార్యక్రమంలో 92 గ్రామాలను గుర్తించామని, బ్యాంకుల ద్వారా రుణాలు అందించి యూనిట్లు గ్రౌండ్ చేయటానికి చర్యలుచేసు కుంటున్నామన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్ .కూర్మనాథ్. డిఆర్ఓ వెంకట నారాయణమ్మ , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి..

కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి గురువారం కలెక్టర్ ఎం హరినారాయణన్ ఆయన క్యాంపుకార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి ఆత్మకూరు నియోజకవర్గంలో పలు సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి పనులకు సంబంధించి నిధుల మంజూరుకు వినతిపత్రం సమర్పించారు. మర్రిపాడు మండలం కోనసముద్రం చెరువుకు సోమశిల జలాశయం ఉత్తరకాలువ ద్వారా సాగునీటిని అందించేందుకు శాశ్వత ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. శ్రీకొలను చెరువుకు సంబంధించి మరమ్మతు పనులకు నిధులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని, ఆత్మకూరు చెరువుకు నీటి విడుదలను కొనసాగించాలని కోరారు. ఏఎస్ పేట మండలం అనుమసముద్రం గ్రామ రైతుల కోరిక మేరకు సోమశిల ఉత్తరకాలువ ద్వారా 0.2 టీయంసీల నీటిని విడుదల చేయాలని, దీని ద్వారా వరి పంట సాగు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని కోరారు. కొమ్మలేరు వాగు వెడల్పు, అభివృద్ధి పనుల కోసం భూ సేకరణ పనులు చేపట్టేందుకు అనుమతులు ఇవ్వాలన్నారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఇరిగేషన్ కు సంబంధించిన స్థలంలో జిల్లా పరిషత్ హైస్కూల్ నూతన భవనాల నిర్మాణం కోసం అనుమతులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీలో విద్యుత్, తాగునీటి వసతి ఏర్పాటు చేసేందుకు ఆయా శాఖల అధికారులు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

వివాహ రిజిస్ట్రేషన్ చట్టంపై అవగాహన పెంచుకోవాలి

లోక్ అదాలత్ సభ్యులు మాలకొండ రెడ్డి

విశాలాంధ్ర -జలదంకి: సమాజంలో యువతి యువ కులు వివాహ రిజిస్ట్రేషన్ చట్టంపై అవగాహన పెంచుకొని రక్షణ పొందాలని కావలి లోక్ అదాలత్ సభ్యులు ఎం మాలకొండా రెడ్డి పేర్కొన్నారు. జలదంకి మండలం జమ్మలపాలెం అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో వివాహ రిజిస్ట్రేషన్ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లోక్ అదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలు నియంత్రించ డానికి, బహు భార్యత్వానికి నివారించడానికి వివాహ రిజిస్ట్రేషన్ చట్టం ఎంత గానో ఉపయోగ పడుతుందన్నారు. వరకట్న నిషేధ చట్టంపై కూడా అవగాహన పెంచుకోవాలని కోరారు. ముఖ్యంగా మహిళలు 181 హెల్ప్ లైన్ సహాయం తీసుకొని రక్షణ పొందాలని కోరినారు, ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్వాడీ కార్యకర్త మౌనిక మహిళలు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పేద ప్రజలకు రక్ష

విశాలాంధ్ర- వరికుంటపాడు:జగనన్న సురక్ష కార్యక్రమం గురువారం మండలం లోని విరువూరిలో జరిగింది. డిప్యూటీ తహశీల్దార్ మల్లికార్జున, ఎంపీడీవో విజయ భాస్కర్ పాల్గొన్నారు.

పంచాయతీ ఉప సర్పంచ్ పాలకొల్లు భాస్కర్ రెడ్డి సర్పంచులు రవణమ్మ, వెంకటేశ్వర రెడ్డి , వైస్ ఎంపీపీ దేవర బోయిన మధు, సింగిల్ విండో చైర్మన్ కామేపల్లి వెంకటరత్నం పాల్గొని అర్హులైన లబ్దిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ పరిధిలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలోనార్త్ కొండాయపాలెం, కృష్ణంరాజు పల్లి,విరువురు పంచాయతీలకు సంబంధించిన వాలంటీర్లు పాల్గొన్నారు.

అర్హులందరికి సంక్షేమ ఫలాలు

- 2165 ధృవీకరణ పత్రాలు అందజేత

విశాలాంధ్ర-నెల్లూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలన్న లక్ష్యంతో పాలన సాగిస్తున్నారని, అందులో భాగంగానే జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులైన వారికి 11 రకాల ధృవీకరణ పత్రాలు అందచేస్తున్నారని ఆత్మకూరు మండల పరిషత్ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్ రెడ్డి, మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ చిట్టమూరు జితేంద్రనాగ్ రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం గురువారం మండలం లోని మహిమలూరులో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పొందేందుకు అవసరమైన ధృవీకరణ పత్రాల కోసం రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా ఒక్కరోజులోనే జగనన్న సురక్ష శిబిరాల వద్ద అందిస్తున్నారని అన్నారు. జగనన్న సురక్ష ద్వారా ప్రజల కు ఎంతో మేలు జరుగుతుందని, 11 రకాల ధృవీకరణ పత్రాలు ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా అందచేస్తున్నారని వివరించారు. గతంలో కావాల్సిన ధృవపత్రాల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేదన్నారు. అనంతరం లబ్దిదారులకు పత్రాలను పంపిణీ చేశారు. మండలంలోనే అత్యధికంగా 2165 ధృవీకరణ పత్రాలు మహిమలూరు సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అందచేయడం విశేషం. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, తహశీల్దారు లక్ష్మీనరసింహం, వ్యవసాయా ధికారి, సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, ఏపీఓ, ఏపీయం, ఏఈఈ, ఈఓపీఆర్ డి, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, సచివా లయ సిబ్బంది, వాలంటీర్లు, స్వయం సహాయసభ్యులు, సచివాలయ కన్వీనర్లు, ప్రజలు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర- నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరికి అవసరమైన 11 రకాల ధృవీకరణ పత్రాలను ఉచితంగా అందచేసేం దుకు ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష క్యాంపులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 15, 16, 18 వార్డులకు సంబంధించిన సచివాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ బల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెసీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందుకునేందుకు అర్హత ఉండి ధృవీకరణ పత్రాలు పొందలేని వారు, రేషన్ కార్డుల్లో స్ప్లిటింగ్ చేసుకునేందుకు, పట్టాదారు పాసుపుస్తకాలు తదితర 11 రకాల ధృవీకరణ పత్రాలను అందచేసేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని, డివిజన్ పరిధిలో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. జగనన్న సురక్ష క్యాంపు వద్ద ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును పరిశీలించి ప్రజలకు సేవలు చేయాలని సూచించారు. అనంతరం పలువురు లబ్దిదారులకు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా మంజూరు చేసిన ధృవీకరణపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీఓ ఎస్ కరుణకుమార్, జెసీయస్ కో ఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, వైస్ చైర్మన్ షేక్ సర్దార్, పట్టణ వైఎస్సార్సీపీ కన్వీనర్ అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, సొసైటి బ్యాంకు చైర్మన్ నాగులపాటి ప్రతాప్ రెడ్డి, కౌన్సిలర్ గంధళ్ల వేణు, వైఎస్సార్సీపీ నాయకులు మహ్మద్ ముజిబుల్లా పాల్గొన్నారు.

చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు ఒంటరిగా ఎన్నికలకు వచ్చేందుకు భయపడుతున్నారు..

- మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు ఒంటరిగా ఎన్నికలకు వచ్చేందుకు భయపడుతున్నారని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. నెల్లూరు నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి గురువారం మీడియా సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా సాగుతోం దన్నారు. ప్రజలకు సంబంధించిన పలు సమస్యలు పరిష్కారం అవుతున్నాయని, వివిధ రకాల సర్టిఫికెట్లను సత్వరమే అందిస్తున్నాం గత ప్రభుత్వంలో అర్హత ఉన్న వారికి మొండి చేయి చూపించారు జన్మభూమి కమిటీల ద్వారా తమకు అనుకూలమైన వారిని ఎంపిక చేసేవారని, ఇప్పుడు వాలంటీర్లు ఇంటింటికీ తిరుగుతూ అర్హులను ఎంపిక చేసి పథకాలను అందిస్తున్నారన్నారని, వాలంటీర్లు సేవలందిస్తుంటే రాజకీయ అజ్ఞాని అయిన పవన్ కళ్యాణ్ వారిపై ఆరోపణలు చేయడం సరికాదుఒకచోట ఏదైనా ఘటన జరిగితే వాలంటీర్లు అందరూ నేరం చేసినట్టుగా ప్రచారం చేస్తున్నారునెల్లూరు జిల్లాకు సంబంధించి పంట నష్టపరిహారం కింద రూ.79 లక్షల మేర బీమా వచ్చిందికానీ జిల్లాలో కోటి 20 లక్షల మేర కుంభకోణం జరిగిందని ఆరోపణలు చేస్తున్నారు పచ్చ మీడియా అవాస్తవాలు ప్రచారం చేస్తోంది జలదంకి మండలంలో ఒక గ్రామ వ్యవసాయ సహాయకురాలు ఈ- కేవైసి లో చేసిన పొరపాటు కారణంగా ఇతరుల ఖాతాల్లో జమైందని, ఆ మొత్తాన్ని వారి వద్ద నుండి రికవరీ చేసి అర్హులకు ఇప్పిస్తున్నాం. ఇటీవల చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోలో మా పథకాలే ఉన్నాయని, ప్రజలు కూడా ఈ విషయంపై ఆలోచిస్తున్నారన్నారు. పవన్ కళ్యాణ్ కు తన పార్టీపై నమ్మకం లేదు.. అందుకే ఇతర పార్టీలతో కలుస్తున్నారన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని చెబుతున్న చంద్రబాబు ఒంటరిగా ఎన్నికలకు వచ్చేందుకు భయపడుతున్నారు.. చంద్రబాబు పవన్ కళ్యాణ్ లో అప్పుడప్పుడు బిజెపిని కలిసి వస్తున్నారన్నారు. బిజెపి నేతలకు చంద్రబాబు పవన్ కళ్యాణ్ ల పై నమ్మకం లేదు. ప్రభుత్వంపై వ్యతిరేకత కోసం పచ్చ మీడియా విష ప్రచారం చేస్తోంది అని కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఈ మీడియా సమావేశంలో ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి శాసన మండలి సభ్యులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,నుడా చైర్మన్ ముక్కాల ద్వారకనాథ్ ,జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి , నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ , ముత్తుకూరు మండలం వైసిపి అధ్యక్షులు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి,కార్పొరేటర్లు స్థానికులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

దాతల సహకారం మరువలేనిది: ఎంఈవో

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: పేద విద్యార్థుల విద్యకోసం వాసవి క్లబ్ లెజెండ్స్, వాసవి క్లబ్ వనిత ప్రతినిధులు చేస్తున్న సహకారం మరువలేనిదని కందుకూరు మండల విద్యాశాఖ అధికారి కె. సుబ్బారెడ్డి అన్నారు. పట్టణం లోని జనార్ధన కాలనీ ప్రాథమిక పాఠశాలలో 102 మంది విద్యార్థులకు వారు దాతల సహకారంతో యూని ఫాం కుట్టించి రీజియన్ చైర్మన్ అధికార పర్యటన సందర్భంగా గురువారం పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన యూనిఫాం కుట్టించుకునే స్థోమత తల్లి దండ్రులకు లేదని వాసవి క్లబ్ లెజెండ్స్, వాసవి క్లబ్ వనిత వారికి తెలిపిన వెంటనే వారు స్పందించి యూనిఫామ్ కుట్టించినందుకు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గతంలోనూ వీరు పాఠశాలలోని విద్యార్థులకు నోటు పుస్తకా లు, పెన్నులు, పెన్సిళు, పలకలు పంపిణీ చేసినట్లు ఆయన గుర్తు చేశారు. ఇదే కార్యక్ర మంలో వీరితో పాటు బ్యాంక్ ఆఫ్ బరోడా వారు పాఠశా లలకు బీరు వా ను బహు క రించారు. వారికి కూడా ఎంఈఓ, పా ఠ శాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, వాసవి క్లబ్ లెజెండ్స్ జిల్లా ఇంచార్జ్ చీదెళ్ల సోమశేఖర్, రీజియన్ చైర్ పర్సన్ గుర్రం మంజుల కుమారి, జోన్ చైర్ పర్సన్ నూకల వెంకట సుబ్బారావు, లెజెండ్స్ ప్రెసిడెంట్ కోట వెంకటేశ్వర్లు, సభ్యులు గుర్రం అల్లూరయ్య, వనిత ప్రెసిడెంట్ కొత్తూరు నటరాజ్ కుమారి, సెక్రటరీ నారాయణ, సుకన్య, కోశాధికారి పేరూరి లలిత, సిఆర్పీ ఎం. వెంకట రమణారెడ్డి పాల్గొన్నారు.

రొట్టెల పండుగ ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: ఈనెల 29 వ తేదీ నుంచి ప్రారంభం కానున్న నెల్లూరు బారా షహీద్ దర్గా రొట్టెల పండుగను నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిషనర్ వికాస్ మర్మత్ తెలిపారు. రొట్టెల పండుగ నిర్వహణ ఏర్పాట్లను బారా షహీద్ దర్గాలో కమిషనర్ గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రానున్న భక్తులను దృష్టిలో ఉంచుకుని నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో దర్గా ప్రాంగణంలో అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. షామియనాలు, కమాండ్ కంట్రోల్ విభాగం, వి.ఐ.పి రిసెప్షన్, సి.సి కెమెరాలు, విద్యుత్ లైటింగ్, పారిశుద్ధ్యం, స్త్రీలకు మరుగుదొడ్లు, పార్కింగ్, మహిళలకు రక్షణ, బారికేడ్ల నిర్మాణం, పోలీసుల పర్యవేక్షణ, స్వర్ణాల చెరువు తీరం వెంబడి భద్రతా చర్యలు వంటి వివిధ అంశాలకు ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలి పారు. అన్ని ప్రభుత్వ విభాగాల ను సమన్వయం చేసుకుని రొట్టెల పండుగను ఘనంగా నిర్వ హించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని కమిషనర్ వెల్లడిం చారు. పండుగకు విచ్చేసే భక్తులంతా క్రమశిక్షణగా రొట్టెలు మార్చుకునేలా, దర్గాలో మొక్కులు చెల్లించుకునేలా పటిష్ట ఏర్పాట్లను పూర్తి చేస్తామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డి.ఎస్.పి అబ్దుల్ సుబహాన్, యస్.ఈ. సంపత్ కుమార్ , డీ.సి.పి.దేవి కుమారి, ఆరోగ్య శాఖాధికారి వెంకట రమణ, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పయనిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి..

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: చిన్న వయసులోనే మొదటి సారి ముఖ్యమంత్రి స్థానం అధిష్టించినప్పటికీ దేశం మొత్తం అనుసరించ దగ్గ పాలన అందిస్తు న్నారని, అలాంటి పాలనలో తా ము భాగస్వామినైనందుకు సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి గురువారం కందుకూరు మండల పరిధిలోని మాచవరం , పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలలో నిర్వహించిన జగనన్న సురక్షలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు పత్రాలు అందించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ అతి చిన్న వయసులో మొదటిసారి ముఖ్యమంత్రి స్థానాన్ని అధిష్టించి నప్పటికీ దేశం అనుసరించదగ్గ పాలనను అందిస్తూ తండ్రిని మించిన తనయుడుగా పేరు తెచ్చుకు న్నారని శాసనసభ్యులు మానుగుంట మహిధర్ రెడ్డి అన్నారు. ఆనాడు చెప్పినట్టుగానే తన తండ్రి పేదల ప్రజల కోసం ఒక అడుగు ముందుకు వేస్తే తాను రెండు అడుగులు వేస్తానని చెప్పిన మాట ప్రకారం నేడు దేశం గర్వించదగ్గ పాలనను అందిస్తున్నారని అలాంటి పాలనలో భాగస్వామినైనందుకు తనకి సంతోషంగా ఉంద న్నారు. రాష్ట్రం కరోనా తో ఆర్థిక ఇబ్బందు లతో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్న ప్పటికీ తాను చెప్పిన మాట ప్రకారం సంక్షేమ కార్యక్రమాలు ఎక్కడా ఆపిన దాఖలాలు లేవన్నారు. ఓ పక్క సంక్షేమం, మరో పక్క గ్రామ స్వరాజ్యం పేరుతో పాలను ప్రజల ముందుకే తెచ్చిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందని, నేడు ఆంధ్రప్రదేశ్‌లో అమలు అవుతున్న అనేక పథకాలు పై దేశం లో అనేక రాష్ట్రాలు అధ్యయనం చేస్తున్నాయని, గతంలో వృద్ధులు వికలాంగులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందుకోవాలంటే ఎన్ని ఇబ్బందులను ఎదుర్కొనే వారో అందరికీ తెలుసునన్నారు. నేడు తెల్లవారు జామున 5 గంటలకే అవ్వ తాతలకు ఇంటి వద్దనే పెన్షన్ ఇస్తున్నారన్నారు. కానీ వారికి రావాల్సిన అనేక సంక్షేమ కార్యక్రమాలను వాలంటీరు వ్యవస్థ ద్వారా అందిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లోనేనని అటువంటి పాలనలో భాగమైనందుకు తనకి ఆనందంగా ఉందని ప్రజలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు.

నియోజకవర్గ అధ్యక్షులుగా రఫీ

విశాలాంధ్ర - కావలి : నూర్ భాషా ముస్లిం సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులుగా రఫీ నియమితులయ్యారు. నూర్ భాషా, దూదేకుల రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎస్ బాజీ ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా అధ్యక్షులు షేక్ మస్తాన్ బాష ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్కే మస్తాన్ భాష, కావలి నియో జక వర్గ అధ్యక్షులు ఎస్ కే రఫీ, సంఘ నాయకులు ఎస్ కే మౌలాలి, ఎస్ కే ఖాదర్ బి, ఎస్కే షాహినా, ఎస్కే మైమున్నీసా, సామియా, బేబీ జాన్ పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - కావలి : బ్యాంక్ ఆఫ్ బరోడా 116వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా స్థానిక రైల్వే రోడ్ లోని ఆ బ్యాంకు ప్రధాన శాఖ ఆవరణలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. రోటరీ క్లబ్ ఆఫ్ కావలి అధ్యక్షుడు చెన్నంశెట్టి దినేష్ ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో 40 మంది సిబ్బంది, వినియోగదారులు, రోటరీ క్లబ్ సభ్యులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ మేనేజర్ గణేష్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ తిరుమల ప్రసాద్, రోటరీ క్లబ్ కార్యదర్శి పుట్టం మోహన్ రెడ్డి, సభ్యులు వెంకటసుబ్బయ్య, గోపీక్రిష్ణ, నల్లూరి రవికుమార్, రెడ్ క్రాస్ ప్రతినిధులు హరినారపరెడ్డి, ఓరుగంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ అజీజ్ ను సత్కరించిన రాజా నాయుడు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఇటీవల కాలంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమించబడ్డ దొడ్డప నేని రాజా నాయుడు నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షు లు అబ్దుల్ అజీజ్, టీడీపీనేత అబ్దుల్ అజీజ్‌ను హరనాథపురంలోని వారి నివాసం లో మర్యాద పూర్వకం గా కలిసి గజమాల, శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా తన పై నమ్మకం ఉంచి ప్రోత్సహించి నందుకు అబ్దుల్ అజీజ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన పై పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. వారితో పాటు పెంచల్ నాయుడు, పొత్తూరి శైలజ, కనపర్తి గంగాధర్, చెంచయ్య, రమణయ్య నాయుడు, అస్లాం, ఖదీర్, దావూద్, జగన్ భాస్కర్ నాయుడు, ముని శేఖర్ నాయుడు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ పరిశీలించిన డిఎంఅండ్‌హెచ్ఓ

విశాలాంధ్ర -మనుబోలు: మను బోలు మండలం అక్కం పేట గ్రామంలోని వైయస్సార్ హెల్త్ క్లినిక్ ను డిఎంఅండ్ హెచ్ ఓ పెంచలయ్య గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వైయస్సార్ హెల్త్ క్లినిక్ పై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందిని సూచించారు. అంతేకాకుండా నిత్యం రోగులకు అందు బాటులో ఉండి వైద్య పరీక్షలు నిర్వహించాలని కోరారు. అనంతరం రిజిస్టర్లు రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్ హెల్త్ క్లీనింగ్ లను గ్రామాల్లో ప్రారంభించిందని రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఇది ఇలా ఉండగా వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్ ను ఇటీవల మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి గ్రామంలో లాంచనంగా ప్రారంభించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ కార్యక్రమం లో సిబ్బంది పాల్గొన్నారు.

హైదరాబాద్ సభలో మాదిగల సత్తా చాటుదాం

విశాలాంధ్ర- నెల్లూరు: కావలి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ, అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం బోగోలు మండలం లోని చెంచులక్ష్మి పురంలో నియోజకవర్గ కన్వీనర్ అక్కిలగుంట ఏసు మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జ్ సూరిపాక వాసుదేవ మాదిగఎంఎస్పీ జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగపాల్గొని. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హలో మాదిగ చలో హైదరాబాదుకు లక్షలాది మందితో ఆగష్టులో ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా జరిగే హైదరాబాద్ కేంద్రంగా మాదిగల విశ్వరూప మహాసభకు తరలి రావాలన్నారు.

గిరిజనుడిని చిత్రహింసలకు గురిచేయడం దారుణం

- దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు మల్లి

విశాలాంధ్ర - కావలి: గత రెండు రోజుల క్రితం ఒంగోలులోని ప్రకాశం నగర్లో ఒక గిరిజన యువకుడైన మోటు నవీన్ అనే యువకుడిపై కొందరు క్రిమినల్స్ దూరంగా తీసుకొని వెళ్లి చిత్రహింసలు పెట్టి అతనిపై మూత్రం పోసి అసభ్యకరంగా ప్రవర్తించి చిత్రహింసలకు గురిచేసి దానిని వీడియో తీసి పబ్లిక్ లో పెట్టడం ఘోరమైన సంఘటన అని అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు మల్లి పేర్కొన్నారు. గురువారం కావలి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడుతూ దళిత గిరిజనలను హత్య చేసిన వారిని ఊరేగించి వారిని హీరోలుగా చూపించడం మరీ ఘోరమైన చర్య అని పేర్కొన్నారు. అందువల్లే రోజు రోజుకు అత్యాచా రాలు ఎక్కువైపోతున్నాయన్నారు. 10రోజుల క్రితం మధ్యప్రదేశ్ లో ఒక బిజెపి కార్యకర్త గిరిజనుడిపై మూత్రం పోసారని, దీనిపై వెంటనే నాయకులు స్పందించారని తెలిపారు. నిందితుడిని జైల్లో పెట్టడమే కాకుండా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ బాధితుల కాళ్లు కడిగి జరిగిన అవమానానికి చింతిస్తున్నానని చెప్పాడని తెలిపారు. కానీ జగన్మోహన్ రెడ్డి కనీసం జరిగిన సంఘటనకు వికట్టా హా సంగా జగన్మోహన్ రెడ్డి, హోం మంత్రి వనిత ఇద్దరూ పగలబడి నవ్వడం ఘోరమైన చర్య అన్నారు. దళితులు, గిరిజ నులపై అత్యా చారాలు చేస్తే ప్రతిగా అపహాస్యంగా నవ్వడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. వెంటనే నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముక్కు మోహన్‌నావు, చౌటూరి వెంకట రత్నం, ఎమ్మార్పీఎస్ నాయకుడు జరుగుమల్లి విజయరత్నం, అశోక్, వేణు, బొంగులూరి శ్రీనివాసులు, జెడ్డా వాసు పాల్గొన్నారు.

పేదవారి ఆకలి తీరుస్తున్న ఐఎఫ్‌సి ఫౌండేషన్

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: 'ఆకలికి అందరూ బంధువులే' అనే నినాదంతో ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో ఈ రోజు పేద వారి కోసం కందుకూరులో ఊరి బయట నివాసం ఉండే వృద్ధు లను, వికలాంగుల గుర్తించి వారికి భోజనాల ప్యాకెట్లు అందించారు. ప్రతి ఒక్క రూ తమ సామాజిక బాధ్యతగా పేదవారికి సహాయం అందిస్తే సమా జానికి ఎంతో మేలు జరుగుతుందని ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ అన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రసిడెంట్ సాజిద్, ట్రెజరర్ హఫీజ్, ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్ షంషుద్దీన్, పాల్గొన్నారు.

పలు ప్రాంతాలలో నగర ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: నెల్లూరు నగరంలోని ఎఫ్‌సిఐ కాలనీ సాయి బాబా గుడి వద్ద 9వ డివిజన్ లో నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ జగనన్న సురక్షను ప్రారంభించి ప్రజలకు అవసర మైన ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఎవరికైనా సాంకేతిక కారణాలతో పథకాలు అందడంలేదో అలాంటి వారికి కూడా పథకాలు అందే విధంగా జగనన్న కార్యక్రమాలు జరుగుతున్నాయని, అందులో భాగంగా గురువారం స్థానిక డివిజన్ కి సంబంధించి దాదాపు 1900 మంది పైగా ధృవీకరణ పత్రాలు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్, 9వ డివిజన్ ఇంచార్జి వంగాల శ్రీనివాసులు రెడ్డి, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అనిల్ కుమార్ యాదవ్ నగరంలోని 53వ డివిజన్ వెంకటేశ్వరపురం పాలిటెక్నిక్ కళా శాలలో 30 కంప్యూటర్లతో కూడిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లాబొరేటరీని ప్రారం భించారు. జగనన్న ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తోం దని, విద్యార్థులు కంప్యూటర్ ల్యాబ్‌ను ఉపయోగించుకొని బాగా చదువు కోవాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవరకొండ సుజాత, షేక్ సఫియా బేగం, నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు షేక్ జమీర్, వైసిపి నాయకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

సత్వర సేవలందించేందుకే జగనన్న సురక్ష: సర్పంచ్

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: ప్రజలకు సత్వర సేవలందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని కొండసముద్రం సర్పంచ్ మన్నం వెంగమ్మ రమేష్ అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం గురువారం మండలంలోని కొండసముద్రం గ్రామంలో ఎంపిడిఓ రఫిక్ అహ్మద్, తహశీల్దారు సుందరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంగమ్మ మాట్లాడుతూ ప్రజా సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యేలా అక్కడే జగనన్న సురక్ష క్యాంపులు ఏర్పాటు చేసి పరిష్కారం చూపుతూ వారికి అదేరోజు సర్టిఫికెట్‌లను మంజూరు చేసి ఉచితంగా అందిస్తున్న ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. ఈ సంద ర్భంగా కొండసముద్రం సచివాలయం పరిధిలోని ప్రజ లందరి తరుపున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి, ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపుతున్నా మన్నారు. దీన్ని ప్రజలందరూ సద్విని యోగం చేసుకోవాలని ఇంతటి పారదర్శక పాలన చేస్తున్న ముఖ్య మంత్రి కి మీరంతా నిండుమనసుతో ఆశీర్వదించాలని కోరారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శోభిక, జెడ్పిటీసీ ఇంటూరి భారతి, ఎంపీపీ పొనుగోటి మౌనిక, పోలినేనిపాలెం ఎంపీటీసీ చింతలపూడి రవీంద్ర, కో-ఆప్షన్ సభ్యులు, వైసీపీ నాయకులు మన్నం వెంకటరమేష్, మండల మీడియా అధికార ప్రతినిధి పరిటాల వీరాస్వామి, మండల జేసీఎస్ కన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు, వైసీపీ సీనియర్ నాయకులు ఇంటూరి హరిబాబు, ఉప సర్పంచ్ నరసింహం, ఆర్ఐనర్సయ్య, సచివాలయం సిబ్బంది, గృహ సారథు లు, వలంటీర్లు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.



పదోన్నతలు బాధ్యతలు పెంచుతాయి..

విశాలాంధ్ర-ముత్తుకూరు: పదోన్న త లు బాధ్యతలు పెంచుతాయని ముత్తుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు చల్ల శ్రీనివాసులు రెడ్డి తెలి పారు. ఈ పాఠశాలలో టీచరుగా పని చేస్తున్న చల్లపల్లి అనంతలక్ష్మి పదోన్నతిపై ఆత్మకూరు ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయు రాలుగా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా జరిగిన సన్మాన సభలో ఆయన మాట్లా డుతూ బదిలీలు, పదోన్న తులు ప్రభుత్వ ఉద్యోగులు సహజమే అయిన బాధ్య తలను మరింత పెంచు తాయని ఆయన తెలిపారు. పనిచేసిన ప్రతిచోట ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి సన్మాన సభ ఏర్పాటు చేస్తారన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు చదువులు చెప్పడంలో శ్రద్ధ తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయు లు, పోతనేతర సిబ్బంది పాల్గొన్నారు.

యువకుడు హత్యకు సహజీవనమే కారణం

- కేసును ఛేదించిన పోలీసులకు అభినందనలు తెలిపిన సీఐ

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలు మండలం చెర్లపల్లి కు చెందిన యువకుడు చీకిరి రవిబాబు హత్యకు సహజీ వనమే ప్రధాన కారణమని పొదలకూరు సీఐ సంగమే శ్వరరావు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మనుబోలు మండలం కుడితిపల్లిలో ఈనెల 14వ తేదీన మనుబోలు మండలం చెర్లోపల్లి కి చెందిన చీకిరి రవిబాబు హత్యకు గురైన అందరికీ విదితమే..చీకిరి రవిబాబు తల్లి ఫిర్యాదు మేరకు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టి నిందితులను అదుపులో తీసుకొని గురువారం తమ పోలీసు స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడు చీకి రవికి 15 సంవత్సరాల క్రితం వివాహమై 15 రోజులకే భార్య వెళ్లి పోయిందని పేర్కొన్నారు. ఈ క్రమంలో మండలంలోని కుడితి పల్లి గ్రామానికి చెందిన ఆమడపు మంగమ్మతో అక్రమ సంబంధం ఏర్పడి కొద్దిరోజులు సజావుగా సాగింది. ఆమెకు కుమారుడు కుమార్తె ఉన్నారు. తన భర్త చనిపోవడంతో చీకి రవితో సహజీవనానికి నిరాకరించింది దీంతో ఎలాగైనా ఆమెని అల్లరి పాలు చేయాలని నెపంతో తరచూ ఆమెని వేధిస్తున్న క్రమంలో 14వ తేదీ రాత్రి 9 గంటల సమయం లో మంగమ్మ ఇంటికి చేరి గొడవ పడ్డారు. ఈ క్రమంలో మంగమ్మ కుమారుడు ఇనుప పైపుతో రవి తలపై మూడు చోట్ల కొట్టాడు. ఇదే సమయం లో మంగమ్మ కూడా ఇంట్లో ఉన్న కత్తితో రవి భుజం, మీద వీపు మీద గాయ పరిచింది. దీంతో రవి మృతి చెందాడని తెలిసి వరసకు మేనల్లుడైన ఓజోలికి చెందిన శివరాజును పిలిచి గోతంలో మృత దేహాన్ని కట్టి బండేపల్లి సమీపంలోని కనుపూరు కాలువలో పడేశారు. బెయిల్ కోసమని లాయర్ సలహా మేరకు వీరంపల్లి క్రాస్ రోడ్ వద్ద వెళుతుండగా అదుపులో తీసుకొని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచనున్నామన్నారు. కేసును ఛేదించినందుకు డిఎస్పి వీరాంజనేయరెడ్డి అవార్డులు ప్రకటించారు. పొదలకూరు సిఐ సంగమేశ్వర రావు, ఎస్ఐ అజయ్ కుమార్, ఏఎస్ఐ నారాయణ, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, ముని, రాజగోపాల్, పోలీసులు మాధవ్, నరేష్, హోంగార్డ్ బాలాజీని డిఎస్పి వీరాంజనేయ రెడ్డి అభినందించి రివార్డులు అందించారు.

32, 33 డివిజన్‌లలో జగనన్న సురక్ష

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ లోని గురువారం 32, 33 డివిజన్‌లలో జరిగిన జగనన్న సురక్ష లో నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఉచితంగా తొమ్మిది రకాల సర్టిఫికెట్లు పొందేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు అందుతున్న అత్యుత్తమ సేవలు గురించి భారతదేశంలోని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రిలు ఆరా తీయడం విధానం చూస్తే జగనన్న సురక్ష ఎంత మంచి పథకమో అర్థమవుతుందన్నారు. ఇంత మంచి పథకాన్ని ప్రజలకు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రజలకు అవసరమైన సేవలను అధికారుల ద్వారా అందుబాటులోకి తీసుకొచ్చిన పార్లమెంట్ సభ్యులు, ప్రభాకర్ రెడ్డికి ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో 32 వ డివిజన్ కార్పొరేటర్ తాళ్లూరు అవినాష్, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, సిహెచ్ హరిబాబు యాదవ్, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు ఆసిఫ్ భాషా, అజీజ్, హరిత రెడ్డి, నీళ్ల పెంచలమ్మ,, శశికళ, ముక్తియార్, మంజూర్, రెక్టన్, ప్రసాద్, కుప్పన్న, 28వ డివిజన్ ఇన్‌చార్జి నెల్లూరు మదన్ మోహన్ రెడ్డి,33వ డివిజన్ వైసీపీ నాయకులు అలగరా ప్రభాకర్, బెజవాడ మేఘనాథ్ సింగ్, అశోక్, అశోక్ దాస్, సుందరం, రాజమ్మ, లక్ష్మీ, రంగనాయకమ్మ, గని తదితరులతోపాటు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష: జడ్‌పి చైర్‌పర్సన్

విశాలాంధ్ర- నెల్లూరు: ప్రజల సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష అని జడ్‌పి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అన్నారు. జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రె డ్డి రంగారెడ్డితో కలిసి నెల్లూరు రూరల్ మండలం మాదరజు గూడూరు సచివాలయంలో జగనన్న సురక్షలో పాల్గొన్నా రు. ఈ సందర్భంగా అరుణమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహా న్ రెడ్డి వారి పాదయాత్రలో ప్రజల కష్టాలను నేరుగా గమనించి, మన ప్రభుత్వం వచ్చిన వెంటనే, వారి కష్టాలను తీర్చాలని సదుద్దేశంతో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ప్రజలకు నేరుగా అందిస్తు న్నార న్నారు. ఇంకా మిగిలిన సమస్యలను, గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి, వాటిని పరిష్కరిస్తు న్నారన్నారు. జగనన్న సురక్ష ద్వారా, 11 రకాల సర్టిఫి కెట్లు సత్వర పరిష్కారం కోసం 4 వారా ల వ్యవధిలో మండల స్థాయి అధికా రులచే గ్రామ సచివాలయాలలో శిబిరా లు నిర్వహించి పరిష్కరిస్తార న్నారు. గ్రామ ప్రజలందరూ అధికా రు లకు సహకరించి వారి వారి సమస్యలు అధి కారుల దృష్టికి తెచ్చి పరిష్కరించాలని కోరారు. ప్రజా ప్రతినిధులందరూ అధికారులతో సమన్వయంగా పనిచేసి, ప్రజల సమస్య లకు సత్వర పరిష్కారాలు చేయా లన్నారు. తద్వారా మన ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరుతు న్నామన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్‌గా నెల్లూరు రూరల్ నియోజకవర్గ టెక్నా లజీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలుపు తున్నానన్నారు. ఈ కార్యక్ర మంలో నెల్లూరు ఆర్‌డివో, ఎంపీడీవో, తహశీల్దార్, మండల అధికారులు, ఎంపిపి, సర్పంచు లు, కార్పొరేట ర్లు, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వాలం టీర్లు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

'మహిళా శక్తి' పై ప్రత్యేక సమావేశం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యక్రమంలో మహిళా శక్తి కార్యక్రమంపై మహిళలతో ప్రత్యేక సమావేశాన్ని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి గురువారం నిర్వహించారు. మాజీ మునిసిపల్ ఛైర్మన్ తాళ్లపాక అనురాధ మాట్లాడు తూ చంద్రబాబు నాయుడు మహిళా శక్తి అనే అద్భుతమైన కార్యక్ర మానికి శ్రీకారం చుట్టారని రూరల్ నియోజక వర్గంలో మహిళా శక్తి కార్యక్ర మాన్ని ప్రతిష్ఠగా తీసుకుంటున్నామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఒక స్పష్టమైన సందేశంతో నెల్లూరు రూరల్ లో మహిళా శక్తి కార్యక్రమా న్ని అద్భుతమైన కార్యక్రమంగా చేద్దామని, వైసీపీ అధికారంలోకి రాక ముందు నిత్యావసర ధరలు ఎలా ఉన్నాయి ? వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యావసర ధరలు ఎలా పెరిగాయి?' మహిళలకు వివరంగా చెబుతామన్నారు. నిత్యావసర ధరల పెంపుపై, వైసీపీ ప్రభుత్వంపై మహిళలు చాలా అసహనంగా ఉన్నారన్నారు. రేపటి రోజు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే మహిళలకు ఏవిధంగా మేలు జరుగు తుందో మహిళలకు వివరించాలన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు అవుతాయన్నారు. ఈ కార్యక్ర మంలో టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి, నగర అధ్యక్షురాలు రేవతి, రూరల్ అధ్యక్షురాలు వనజా రెడ్డి, బూడిద సుప్రజ, ముప్పాళ్ల విజేత రెడ్డి, కరణం మంజుల, చెక్క అహల్య, షేక్ వహిద, చేజర్ల కవిత, మమతా రెడ్డి, తోట శోభారాణి పాల్గొన్నారు.

రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి: పీడీఎస్‌యు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కడపలో ఈనెల 22.23 తేదీలలో రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతాయని వీటిని జయప్రదం చేయా లని పీడీఎస్‌యు నాయకులు కోరారు. ఈ శిక్షణ సంబంధించి పోస్టరును ఈ రోజు నెల్లూరు నగరంలో వి ఆర్ సెంటర్ పిడిఎస్‌యు ఆఫీసులో ఆవిష్కరించారు. సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సునీల్ మాట్లాడుతూ ఈ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్య వైద్యం అంగట్లో సరుకు లాగా కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, నూతన విద్యా విధానం పేరుతో అనేక రకాల మార్పులు తెచ్చి విద్యార్థులను చెడగొడుతున్నారన్నారు. యూనివర్సిటీలలో కుల మతాల మీద శిక్షలు పెట్టి మతోన్మాదం పేరుతో విద్యార్థులకు మతం రంగు పులువుతున్నారన్నారు. యువత ముందుకు వచ్చి వైద్యం కోసం పోరాడాల్సిన అవసరం ఉందని, అందువల్ల నగరంలో జరిగే రెండు రోజులు క్లాసులను యూనివర్సిటీ ప్రొఫెసర్లు మేధావులని, విద్యార్థులు అధిక సంఖ్యలో వచ్చి జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నెల్లూరు రూరల్ అధ్యక్షులు ఎస్కే షారుక్, కార్యదర్శులు ఆశీర్వాదం, రామచరణ్, వంశీ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

విశాలాంధ్ర కలువాయి : కలువాయి మండలకేంద్రంలోని సచివాలయం 3 పరిధిలో ఎంపిడివో కార్యాలయ ఆవరణలో గురువారం జగనన్న సురక్ష నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి అనీల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు సచివాలయం ద్వారా 11 రకాల సేవలను ప్రజలకు ఉచితంగా అందించేందుకు జగనన్న సురక్ష ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ సువర్ణ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లక్ష్మీదేవి, తహశీల్దార్ జి.స్వర్ణ, ఎంపిడివో. నారాయణ, సచివాలయం 3 వెల్ఫేర్ అసిస్టెంట్ కే.మాధవి, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఏ ఎస్ పేట మండలం అనుమ ముసముద్రం సచివాలయం ఆవరణ లో గత ఐదు రోజు లుగా జరుగుతున్న కంటి వైద్య శిబిరంలో1055 మందికి కంటి పరీక్షలు చేశామని 80 మందికి ఇప్పటివరకు కంటి శుక్లాల ఆపరేషన్లు, రెండు రోజులుగా పూర్తి చేసామని నిర్వాహకులు డాక్టర్ గోసల రాఘవరెడ్డి తెలిపారు. మెట్ట ప్రాంతంలో ఉన్న పేద ప్రజలకు కంటి చూపు ఇచ్చి ఆదుకోవాలన్న దే తమ ధ్యేయమని ఆయన తెలిపారు. చెన్నై శంకర్ నేత్రాలయం వైద్యులు ఆపరేషన్లు చేస్తున్నారని ఆయన తెలిపారు. రెండు రోజులుగా ఆపరేషన్లు చేయించుకున్న వారికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. కంటి అద్దాలు మందులు ఉచితంగా అందజేశారు. ఈ క్యాంపులో ఉచితంగా ఆపరేషన్లు చేయించుకున్న పేదలు నిర్వాహకులకు నేత్రాలయం డాక్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జోరు వానలో గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే రామిరెడ్డి

విశాలాంధ్ర - నెల్లూరు: అల్లూరు మండల పరిధిలోని సింగపేటలో గురువారం జోరు వాన లో కూడా గడప గడప కార్యక్రమంలో కావలి నియోజక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందుతున్నాయా? అని అడిగి తెలుసుకుని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిల వాలంటీర్లు ఉన్నారని వారి ద్వారా ప్రభుత్వ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయని వైసీపీ ఎప్పుడు ప్రజల అండగా ఉంటూ వారి శ్రేయస్సు కోసమేకోసమే పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దండ కృష్టారెడ్డి , నేను సాయికుమార్, ఎంపీపీ దర్శికుంట శశిరేఖ, బీద రమేష్, ఎంపీడీవో శ్రీదేవి పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు: సబ్ కలెక్టర్

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలని లక్ష్యంతో ప్రజల వద్దకే ప్రభుత్వం వచ్చి సేవలందించడం జగనన్న సురక్ష ప్రధాన ఉద్దేశమని కందు కూరు సబ్ కలెక్టర్ శోభిక తెలిపారు. గురువారం మండలంలోని కొండ సముద్రం సచివాలయం లో జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ మన్నం వెంగమ్మ అధ్యక్షతన నిర్వ హించారు ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, జడ్పిటీసీ ఇంటూరి భారతి,ఎంపీపీ పొనుగోటి మౌనిక, పోలినేనిపాలెం ఎంపీటీసీ సభ్యులు చింతల పూడి రవీంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ శోభిక మాట్లాడుతూ అర్హత గల ఏ ఒక్కరూ కూడా ప్రభుత్వపథకాలకు దూరం కాకూడదని, చివరి లబ్ధిదారునికి కూడా సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న సురక్ష లక్ష్యమన్నారు సచివా లయం పరిధిలో 11రకాల సర్టిఫికెట్ లను ఎటువంటి రుసుము లేకుండా లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం జెడ్పిటీసీ ఇంటూరి భారతి, ఎంపీపీ పొనుగోటి మౌనిక, ఎంపీటీసీ చింతలపూడి రవీంద్ర, మండల మీడి యా అధికా ప్రతినిధి పరిటాల వీరాస్వామి మాట్లాడుతూ వలంటీర్లు గృహసారధులను సమన్వయం చేసుకుంటూ గ్రామం మొత్తం జల్లెడపట్టి మరీ అర్హులను గుర్తిస్తున్నామని, గుర్తించిన ప్రతి అర్హునికి ప్రభుత్వ సంక్షేమపథకాలలో చేర్చి వారికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని,ప్రజలవద్దకు ప్రభుత్వం తీసుకొని రావాలని, ప్రజల గడపల ముందు ప్రభుత్వపాలన ఉండాలనే లక్ష్యంతో సీఎం జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని అందులో భాగంగానే అద్భుత కార్యక్రమం జగనన్న సురక్ష కార్యక్రమానికి సీఎం జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని అన్నారు.సర్టిఫికెట్‌ల కోసం కాళ్ళు అరిగేలా ప్రభుత్వ కార్యా లయాల చుట్టూ తిరిగే రోజులు పోయాయని అన్నారు సీఎం గా ప్రమాణ స్వీకారం చేసిన నాటినుంచి పాలనలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. మధ్యవర్తులు ప్రమేయం లేకుండా సంక్షేమపథకాల లబ్ధిని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో వేస్తున్నారని అన్నారు.జగన్మోహన్ రెడ్డి పాలన మచ్చుతునక అని,రాష్ట్రంలో విస్తృత స్థాయిలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు జరుగుతున్నాయని, దీనితో పెద్ద ఎత్తున నగదు బదిలీ జరిగి ద్రవ్యోల్బణం తగ్గిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా సురక్షితంగా ఉందని సీఎంగా జగన్మోహన్ రెడ్డి జీవితకాలం కొనసాగాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు 11 రకాల సర్టిఫికెట్ లను అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీఓ రఫిక్ అహ్మద్, తహసీల్దార్ సుంద రమ్మ, ఆర్ఐ నర్సయ్య,జేసీఎస్ మండలకన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు,వైసీపీ నాయకులు మన్నం వెంకటరమేష్, ఇంటూ రి హరిబాబు, ఉపసర్పంచ్ నరసింహం, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు, గృహసారధులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

నగరంలో చిరుజల్లులు

-ఈదురు గాలులు

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: నగరంలో ఈదురుగాలులతో కూడిన చిరుజల్లులు గురువారం కురిశాయి. ఒక్కసారిగా వాతావరణం మారిపోయి చల్లదనం ఏర్పడింది. గాలులతో కూడిన వర్షం కురిసింది. వేడి గాలులను చవిచూచిన నగర ప్రజలు, ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో హాయిగా ప్రకృతిని ఆస్వాదించారు. ఆత్మకూరు బస్టాండ్, ఏబీఎస్ కాంపౌండ్, కనకమహాల్ సెంటర్, గాంధీ బొమ్మ కూడలి, వీఆర్సీ సెంటర్, ఆర్టీసీ బస్టాండ్, వేదయపాలెం, అయ్యప్ప గుడి తదితర ప్రాంతాలలో చిరుజల్లులు కురిసాయి. పలు ప్రాంతాలలో చిరుజల్లులు కురవడంతో వర్షపునీరు రోడ్ల పై నిలిచింది. చిరుజల్లుల కురుస్తున్న సమయంలో నగరంలో పలువురు పిల్లలు కేరింతలాడుతూ, ఆహ్లాదకరంగా ఆటలాడుకున్నారు.

పులికాట్ సరస్సు పర్యావరణ పరిరక్షణకు చర్యలేమిటి?

రాజ్యసభలో ప్రశ్నించిన బీద మస్తాన్ రావు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పులికాట్ సరస్సు పర్యావరణ పరిరక్షణపై రాజ్యసభలో కేంద్ర పర్యావరణ అటవీ వాతావరణంలో మార్పుల మంత్రి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు కోరారు. పులికాట్ లేక్ ఎకోసిస్టమ్ లో నీటి మట్టాలు క్షీణించడం లవణీయత పెరగడం వలన నీటి పక్షి ఆవాసాల మొత్తం నెట్‌వర్క్‌ను , సుదూర వలస పక్షులకు ప్రత్యామ్నాయ స్టాప్-ఓవర్ ఫీడింగ్ సైట్‌లను కనుగొనడం కష్టతరం గా మారిందని భావిస్తున్నారా? అలా అయితే పులికాట్ లేక్ ఎకోసిస్టమ్ పరిరక్షణ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? తీసుకోవాలని భావిస్తున్నారా? అలా అయితే, దాని వివరాలు తెలపండి .. కాకపోతే, దానికి గల కారణాలు ఏమిటి? ' అని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం లోని పర్యావరణ అటవీ వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ రాష్ట్ర మంత్రి అశ్విని కుమార్ చౌబే సమాధానమిస్తూ పులికాట్ సరస్సు పర్యావరణ వ్యవస్థ భౌగోళికంగా తమిళనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు రెండింటిలోనూ ఉందని, పెరుగుతున్న లవణీయత , జీవవైవిధ్య నష్టం గురించి ఆందోళనలు ఉన్నాయని, ముఖ్యంగా ఎగువ ప్రాంతాల నుండి మం చి నీటి ప్రవాహం తగ్గిన కారణం గా , సరస్సు బార్ నోరు మూసుకు పోవడం వల్ల సరస్సు మరింత లవణీయమైందని, తక్కువ నివాస యోగ్యమైందని తెలిపారు. తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం నివేదించిన ప్రకారం పక్షుల అభయారణ్యం కోసం యాక్టివ్ మేనేజ్‌మెంట్ ప్లాన్ కింద నీటి పక్షుల నివాసంతో సరస్సు ప్రస్తుతం ఉందని అన్నారు.రెండు రాష్ట్ర ప్రభుత్వాలు సరస్సు పరిరక్షణకు ఇంకా అవసరమైన చర్యలు తీసుకుంటున్నా యని, రాయదొరువు వద్ద నీటి ప్రవాహ వేగాన్ని పెంచేందుకు పూడిక తీత, ఎగువ దిగువ నీటి ప్రవాహాన్ని అధ్యయనం చేయడం మొదలైన అంశాలపై దృష్టి సారించాయని అశ్విన్ కుమార్ చౌబే తెలిపారు.

ఓటర్ల జాబితా తయారీకి పూర్తి సహకారం అందించాలి

వివిధ రాజకీయ పార్టీలకు కలెక్టర్ సూచన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ కోరారు. ఓటర్ల జాబితా సవరణలో బూత్ లెవెల్ అధికారులకు సహకరించాలని కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధు లకు సూచిం చారు. స్థానిక కలెక్టర్ కార్యాలయ శంకరన్ హాల్లో గుర్తింపు పొందిన రాజకీయ నాయకులతో ఓటర్ల జాబితా సవరణపై కలెక్టర్ గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఈనెల 21 నుండి బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికీ తిరిగి ప్రస్తుతం వున్న ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు సంబం ధించిన సమాచారం సేకరిస్తారని బూత్ స్థాయిలో ఏజెంట్లు వారికి సహకరిస్తే ఖచ్చితమైన ఓటర్ల జాబితా తయారవు తుందన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలన్నీ ప్రతి పోలింగ్ స్టేషన్ కు బూత్ లెవెల్ ఏజెంటును నియమించాలని కోరారు. బిఎల్‌వో లు ఈనెల 21 నుండి వచ్చే నెల 21 వరకు ఇంటింటికి తిరిగి ముందస్తు ఓటర్ల జాబితా సవరణ పనులను చేపడతారన్నారు. ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితాలో నమోదు కాని వారు, జనవరి ఒకటి నాటికి 18 సంవత్సరాలు నుండి ఓటర్లుగా నమోదు కావలసినవారు, నివాసం మారి పోయినవారు, చనిపోయిన వారీ సమా చారాన్ని సేకరించి, ఓటర్ల జాబితాలో తప్పులను సరి చేయడానికి చర్యలు చేపడతారన్నారు. ఒకే ఇంట్లో పది మందికి పైగా ఓటర్లు, వంద సంవత్స రాలు దాటిన ఓటర్లు ఉంటే క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. డ్రాఫ్ట్ ఎలక్టో రల్ రోల్ అక్టోబర్ 10 నాటికి పబ్లిష్ చేస్తామని, అక్టోబర్ 17 నుండి నవంబర్ 31 వరకు క్లైములు, అభ్యంత రాలు చేసుకోవచ్చన్నారు. డిసెంబ ర్ 26 నాటికి క్లైములు, అబ్జెక్షన్లు పరిష్కరిస్తామన్నారు. వచ్చే ఏడాది జనవరి 5న తుది ఓటర్ల జాబితా ప్రకటిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఎక్కడైనా పోలింగ్ స్టేషన్లు మార్పు చేయవలసి ఉన్నా ఓటర్ల జాబితా సవరణలో ఏవైనా సమస్యలు ఉన్నా ఇఆర్వోల దృష్టికి తీసుకు రావాలన్నా రు. స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయా రు చేయడానికి, ఎన్నికల సంఘం 9 నెలల ముందే ఓటర్ల జాబితా సవర ణ ప్రక్రియ చేపట్టిందని కలెక్టర్ అన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ మాట్లా డుతూ ఎన్నికల సంఘం జూన్ ఒకటవ తేదీ నుండి ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ చేపట్టిందని, రేపటి నుండి నెలరోజుల పాటు బిఎల్‌వో లు ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితాలో తప్పులను గుర్తించి సరిదిద్దు తారన్నారు. ఈ సమావేశంలో టీడీపీ ప్రతి నిధులు చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, భవానీ ప్రసాద్, వైసీపీ నాయకులు మురళీధర్ రెడ్డి , బిజెపి నుంచి రాజేష్ , శ్రీనివాస్, కాంగ్రెస్ నుండి షేక్ ఫయాజ్, సిపిఎం నుండి మోహన్‌రావు, ఆమ్ ఆద్మీ నుండి జి సత్తార్ పాల్గొని ఒకే ఇంటికి సంబంధించిన ఓట్లు వేరు వేరు పోలింగ్ బూత్‌లో ఉంటున్నాయని ఒకే పోలింగ్ బూత్ లో ఉండే విధంగా చూడాలన్నారు. వాలంటీర్ల ప్రమేయం లేకుండా, బిఎల్‌వో లు ఒత్తిడులకు లొంగకుండా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ రూపకల్ప నకు ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు.

ఇస్కా అనిల్ కుమార్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా రక్త దానం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఇండియ న్ రెడ్ క్రాస్ సొసైటి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ, బ్లడ్ సెంటర్‌లో అనిల్ డయబెటిస్ సెంటర్ అధినేత ఇస్కా అనిల్ కుమార్ రెడ్డి జన్మ దినోత్సవం సందర్భంగా నెల్లూరు జిల్లా మెడికల్ రెప్రజెంటేటీవ్‌లు, పారామెడికల్ సిబ్బంది వారు రక్త దాన శిబిరంను నిర్వహించారు. ఈ శిబిరం లో సుమారు 200 యూనిట్స్ రక్తం ని బ్లడ్ సెంటర్ కి అందచేశారు. ఈ కార్యక్రమానికి రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు మలి రెడ్డి కోటా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తన జన్మ దినోత్సవం నాడు రక్త దానం చేయడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని రెడ్ క్రాస్ ఛైర్మన్ పి. చంద్ర శేఖర్ రెడ్డి కి మేనేజింగ్ కమిటీ సభ్యులు మలి రెడ్డి కోటా రెడ్డికి ప్రత్యక ధన్య వాదాలను తెలిపి రాబోవు రోజులలో కూడా రెడ్ క్రాస్ సొసైటీ కి తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యు లు మలి రెడ్డి కోటా రెడ్డి మాట్లా డుతూ రక్త దానం వల్ల మరో మూడు ప్రాణాలను కాపాడు వచ్చునని ప్రతి మూడు నెలల ఒకసారి రక్త దానం చేయాలని యువతకు పిలుపు నిచ్చారు. పై రక్తదాన శిబిరంలో రక్త దానం చేసిన రక్త దాతలకు సర్టిఫికట్స్ అందచేసి అభినం దించారు. ఈ కార్యక్ర మంలో రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ జయ సింహ, మోటివేటర్లు మధు సుధాన్ రావు, భాస్కర్ రావు రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించేందుకే జగనన్న సురక్ష: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: ప్రజా సమస్యలకు సంతృప్తికర స్థాయిలో పరిష్కారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 'జగనన్న సుర క్ష'తో అర్హులందరికీ సంక్షేమం సాధ్య మని, పథకాన్ని సద్విని యోగం చేసుకోవాలని నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ తెలిపారు. నగర పాలక సంస్థ నగర నియోజకవర్గం పరిధిలోని 9, 51 వ డివిజనుల్లో, రూరల్ నియోజకవర్గం పరిధిలోని 21, 32, 33 వ డివిజన్లులో గురువారం ప్రారంభించిన జగనన్న సురక్ష పథకంలో భాగంగా నగర శాసనసభ్యులు మరియూ నగరపాలక సంస్థ కమిషనర్ పాల్గొని మంజూరు చేసిన టోకన్ల ఆధారంగా లబ్ధిదారులకు వివిధ ధృవపత్రాలు అందచేశారు. జగనన్న సురక్ష శిబిరాలు ఏర్పాటు చేసిన అన్ని కేంద్రాలలో ఆధార్ అప్డేట్ సెంటర్, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తు న్నామని తెలిపారు. సచివా లయ శిబిరాలలో ఏర్పాటు చేసిన స్పంద న కౌంటర్, హెల్ప్ డెస్క్, రిజిస్ట్రేషన్ డెస్క్ ల ద్వారా అన్ని రకాల సేవలను అందిస్తు న్నామని కమిషనర్ వెల్లడించారు. జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా మొత్తం 11 సేవలను అందిస్తున్నామని, కమిషనర్ వివరించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మంత్రి , నగర శాసన సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, స్థానిక డివిజనుల కార్పొరేటర్లు, వైసిపి నాయకులు, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్, అదనపు కమిషనర్, టి.పి.ఆర్.ఓ, అన్ని విభాగాల అధికారులు, సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు

రాజకీయ పార్టీల సమావేశంలో సబ్ కలెక్టర్ వెల్లడి

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : కందుకూరు నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాలు కందుకూరు పట్టణంలోని అన్ని పోలింగ్ బూత్ ల పరిధిలో ఓటమి జాబితా కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు సబ్ కలెక్టర్ ఎం.ఎం శోభిత పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో ఓటర్ల జాబితాలో తప్పు ఒప్పులను సరి చేసే విధంగా కార్యక్రమం చేపట్టినట్టు ఆమె వెల్లడించారు. కార్యక్రమంలో ప్రతి బూత్ కు కేటాయించిన అధికారులు ఆ ప్రాంతానికి తరలివస్తారని ఏవైనా లోపాలు ఉంటే వారికి తెలియజేయాలని కోరారు. రాజకీయ పార్టీలు తాము గుర్తించిన విషయాలను బూత్ లెవెల్ అధికారులకు తెలియజేయాలని చెప్పారు.ఈ కార్యక్రమం ఎన్నికల కమిషనర్ రూపొందించిన మార్గదర్శక సూత్రాల ప్రకారం తయారు చేయబోతున్నట్లు సబ్ కలెక్టర్ వివరించారు. ఇది పారదర్శకంగా జరుగుతుందని చెప్పారు.ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్త తీసుకుంటామని చెప్పారు. ప్రతి మంగళవారం రాజకీయ పార్టీలతో తమ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తామని ఆ సమావేశంలో మీరు గుర్తించిన లోపాలను తెలిపితే వాటిని సరిచేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో కందుకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఏడు మండలాల తహ శీల్దారులు, రాజకీయ పార్టీలకు చెందిన అధికార పార్టీ వైసిపి నాయకులు, టిడిపి నాయకులు సిపిఐ, సిపిఎం, విసికె పార్టీ, బిఎస్‌పి నాయకులు హాజరయ్యారు.

సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్మికుల ధర్నా

విశాలాంధ్ర- నెల్లూరు : ఏపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రెండు రోజుల రిలే దీక్షలలో భాగంగా గురువారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం వద్ద సీఐటీయు ఆత్మకూరు మండల సెక్రటరి కొండమూరి హజరత్తయ్య ఆధ్వర్యంలో కార్మికులు రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ మున్సిపాలిటిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామన్న ముఖ్యమంత్రి తమ హామిని నిలబెట్టుకోవాలని, క్లాప్ డ్రైవర్లకు రూ.18,500 వేతనం అందచేయాలని అన్నారు. పారిశుధ్య కార్మికులకు ఇవ్వాల్సిన సామాగ్రిని సకాలంలో అందచేయాలని కోరారు.

విమాన యానంలో దురుసు ప్రయాణికులపై చర్యలేమిటి?

-పార్లమెంట్ లో ప్రశ్నించిన ఆదాల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విమాన ప్రయాణంలో దురు సుగా ప్రవర్తించే వారిపై ఎలాంటి చర్య లు తీసు కుంటున్నారని నెల్లూ రు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి గురువారం పార్లమెంట్లో ప్రశ్నిం చారు. అలాంటి సంఘటనలు పరిష్కరించడానికి డైరెక్టర్ జనరల్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) అధికారాల పరిధిని విస్తరిం చనున్నారా? అని కూడా ప్రశ్నించారు. పౌర విమాన యాన శాఖ సహాయ మంత్రి డాక్టర్ వికేసింగ్ దీనికి రాత పూర్వకంగా సమాధానం ఇస్తూ మొత్తం 63 మంది ప్రయా ణికులను నో ఫ్లై లిస్టులో ఉంచినట్లు తెలిపారు. ఈ ఏడాది 37 మంది ప్రయాణికులను ఇప్పటి వరకు ఈ లిస్టులో చేర్చినట్లు పేర్కొన్నారు డి.జి.సి.ఎ పరిధిని విస్తరించే అవకాశం లేదని స్పష్టం చేశారు.

చంద్రారెడ్డిపాలెంలో కాకర్ల వైద్య సేవలు

విశాలాంధ్ర- నెల్లూరు: కలిగిరి మండలంలోని క్రిష్టా రెడ్డి పాలెం పంచాయతి లోని చంద్రారెడ్డిపాలెం లో కాకర్ల ట్రస్ట్ అధ్వ ర్యంలో సంజీవని ఆరో గ్య రథం ద్వారా 60వ రోజు 206 మందికి ఉచిత వైద్య సేవలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ వైద్య సేవలు నిర్వస్తున్న దగ్గర కాకర్ల ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ సందర్శించి పెద్ద వాళ్ళను, మహిళలను ఆప్యా యంగా పలకరించి ఆరోగ్య సమస్యలను తెలుచు కున్నారు. అనంతరం గుండె సర్జరీ చేసుకున్న మాజీ మండల టీడీపీ మహి ళా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ కుమారుడు కుమ్మరి క్రిష్ణయ్య ను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని దైర్యంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ నాయ కుడు డబ్బుకుంట మాలకొండయ్య (బుజ్జయ్య) మాట్లాడుతూ నియోజకవర్గంలో కాకర్ల చారిత్ర బుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు ఎలకట్ట లేనివని అన్నారు. వింజమూరు లో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటిన్ ఎందరో నిరు పేదలకు ఆకలి తీరు స్తుంద న్నారు. వివిధ ప్రాంతాలలో ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసిన మంచి నీటి చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ చేసి ప్రజల దాహార్తి ని తీరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో బాసెం నరసింహాలు నాయుడు, పలువురు టీడీపీ నాయకులు పాల్గున్నారు.

12వ వార్డులో జగనన్న సురక్ష

విశాలాంధ్ర - కావలి: పట్టణంలోని రామూర్తిపేట లోని 12వ వార్డు దంతంవారి వీధిలో గురువారం జగనన్న సురక్ష కార్యక్ర మాన్ని వార్డు ఇంచార్జి చేవూరి కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ వైసీపీ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కిరణ్, మాజీ ఫ్లోర్ లిడార్ కనమర్లపూడి నారాయణ, నాయుడు రాం ప్రసాద్, కుందుర్తి కామయ్య, సాహుల్ హమీద్, అనురాధ, టి.పి.ఎస్. బాబూరావు హాజరయ్యారు. ఈ సందర్భం గా మున్సిపల్ కమిషనర్ కిరణ్, కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి పలువురు వైసీపీ నాయకులు అర్హులైన లబ్ధిదారులకు సర్టిఫికెట్ల ను అందజేశారు. ఈ సందర్భంగా చేవూరి కిరణ్ ముఖ్య అతిథు లకు శాలువలు కప్పి పుష్ప గుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను మనరాష్టం లో అమలు చేస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కు తుందన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎవరికైనా ప్రభుత్వం అందిస్తున్న పథకాలు రాకుంటే వెంటనే అధికారులకు తెలియజేస్తే అధికారులు లోపాలు సవరించి అందరికి అందిస్తారన్నారు. ఈ కార్యక్ర మంలో చేవూరి చిన్న, దావులూరి సన్నీ, రాజేష్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్మికుల దీక్ష

విశాలాంధ్ర - కావలి : తమ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ మునిసిపల్ కార్మికులు కావలి మునిసిపల్ కార్యాలయం ఎదుట గురువారం దీక్షను చేపట్టారు. సిఐటియు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సిఐటియు అనుబంధ పారిశుధ్య కార్మికులు మహిళా కార్మికులు దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి గతంలో కార్మికులకు ఇచ్చిన పర్మినెంట్ హామీని ఇప్పటికీ అమలు చేయలేదని, నాలుగు సంవత్సరాలు పరిపాలన పూర్తి చేసు కున్నప్పటికీ ఇచ్చిన పర్మినెంట్ హామీని ముఖ్యమంత్రి నిలుపుకోలేదని, కనీస వేతనాలు అమలు చేయలేదని, నాలుగు ఐదు సంవత్సరాల నుండి డైలీ కార్మికులుగా పనులు చేస్తున్న కార్మికులను ఔట్సోర్సింగ్ లో చేర్చలేదని, కార్మికులకు ఇవ్వవలసిన పనిముట్లు, వస్తువులను కూడా ఇవ్వటం లేదన్నారు. కార్మికుల సమస్య లను పరిష్కరించకుండా ప్రభు త్వం కాలయాపన చేస్తుందన్నారు. మున్సిపల్ కార్మికులపై పని భారాన్ని విపరీతంగా పెంచిందని, ఇలా పని భారాన్ని పెంచడం ప్రభుత్వా నికి ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. అంతే కాకుండా క్లాప్ డ్రైవర్లు గా చేస్తున్న వారికి తక్కువ జీతాలు ఇస్తున్నారని, వారికి రూ.18, 500 వేతనాలు ఇవ్వాలని, డైలీ కార్మికులకు ఇవ్వవలసిన మూడు నెలల జీతం వెంటనే ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని, వారి సమస్య లన్నిటిని వెంటనే పరిష్కరించాలని, పరిష్కరించే వరకు దశల వారి పోరాటాలను కొనసాగిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వై కృష్ణ మోహన్, జి మధుసూదన్ రావు, యూనియన్ నాయ కులు తురక సీనయ్య, బిరదల మహేష్, ఒంగోలు రమేష్, మహి ళా నాయకులు పల్లిపాటి అనిత, అప్పడి జ్యోతి, దేవరపల్లి పార్వతమ్మ, చేవూరి సునీత, లక్ష్మీకాంతమ్మ, తదితర కార్మికులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించిన మున్సిపల్ కార్మికులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యం లో నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయాన్ని మున్సిపల్ కార్మికులు గురువారం ముట్టడించారు. మంచి నీటి సరఫరా మినహా మిగతా అన్ని విభాగాలలో కార్మికులు విధులు బహిష్కరించారు. మునిసిపల్ కార్మికులను పర్మినెంట్ చేసేంతవరకు పోరాడుతామన్నారు. వివిధ రూపాల్లో ఆందోళనలు చేపడుతామని నిర్వహిస్తాం. ప్రభుత్వం దిగి రాకపోతే నిరవధిక సమ్మెకు సైతం వెనకాడబోమని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. గేటు వద్ద పోలీసులు కార్మికులను అడ్డుకోవడంతో తోపులాట, నగర పాలక సంస్థ ప్రధాన గేటు తోసుకొని కార్యా లయంలోకి మున్సిపల్ కార్మికులు చొచ్చుకు వెళ్లారు. స్థానిక సమస్యలు పరిష్కరించేంత వరకు కదిలేది లేదని భీష్మించుకుని కూర్చున్నారు. మున్సిపల్ కమిషనర్ వికాస్ మరమ్మత్ వారితో చర్చిం చారు. ఒక్క ఉద్యోగిని కూడా లోపలికి వెళ్లనీకుండా కార్పొరేషన్ కార్యాలయాన్ని మున్సిపల్ కార్మికులు దిగ్బంధించారు. తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. తొలుత బారాషాహీద్ దర్గా నుండి కార్పొరేష న్ కార్యా లయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వ హిం చారు. ప్రభుత్వం స్పందించకపోతే నిరవధిక సమ్మెకు సైతం వెనకాడబోమని హెచ్చరించారు. కార్పొరేషన్ కార్యా లయం రెండు ద్వారాలని మూసివేసి ముట్టడి కార్యక్రమాన్ని నిర్వ హించారు. మధ్యాహ్నం రెండున్నర గంటలకు మున్సిపల్ కమిషనర్ వికాస్ మరమ్మత్ కార్యాలయానికి చేరుకుని కార్మికులతో చర్చిం చారు. రాతపూర్వక హామీ కోసం కార్మికులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, రూరల్ అధ్యక్షులు కిన్నెర కుమార్, జిల్లా కార్యదర్శి కె.పెంచల నరసయ్య, నాయకులు పి సూర్య నారాయణ, కొండా ప్రసా ద్, ఆర్ శ్రీనివాసులు, సంపత్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం అశోక్, దేశ మూర్తి, సునీల్, సుజాతమ్మ, కామా క్షమ్మ, వజ్రమ్మ భాగ్యమ్మ,బాలు, కృష్ణ, ఆనంద్, గౌతమ్, వెంకటయ్య, షబ్బీర్, జయ కుమార్ అధిక సంఖ్యలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలకు మీ ఇంటి బిడ్డగా సేవలందిస్తా : మంత్రి కాకాణి

విశాలాంధ్ర -మనుబోలు: 'సర్వేపల్లి నియోజకవర్గం ప్రజలకు మీ ఇంటి బిడ్డగా సేవలందిస్తాను..' అని వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మండల కేంద్రమైన మనుబోలు జగనన్న సురక్షకు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గతంలో ఆంధ్ర రాష్ట్రం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అప్పులు పాలై పోతుందని శ్రీలంకగా మారబోతుందని విమర్శించారని, ప్రస్తుతం అదే నోటితో జగన్మోహన్ రెడ్డి ఒక్క బటన్ నొక్కితే తాను ఐదు బటన్‌లు నొక్కుతానని చెబుతున్నాడన్నారు. 2014లో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేశారని మళ్లీ 2024లో ఎన్నికలు రానుండడంతో మళ్లీ ప్రజలను మభ్యపెట్టి మోసం చేసేందుకు సిద్ధమవుతున్నాడని విమర్శించారు. చంద్రబాబు నిలువెత్తు అబద్దానికి నిదర్శనం అయితే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆయన బిడ్డ జగన్మోహన్ రెడ్డి విశ్వసనీయతకు నిదర్శనమని పే ర్కొన్నారు. జగనన్న సురక్ష ద్వారా లబ్ధిదారులకు అందని పథకాలు అందేట్టు చేసేం దుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. జగనన్న సురక్షలో ఇన్‌కం టాక్స్ కట్టే వారు బయట ప్రాంతాల్లో ఉద్యోగులు ఉన్నా, కారుకొన్న వారి కుటుంబంలో పెన్షన్ అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. చిన్నచిన్న పొరపాట్ల వల్ల సంక్షేమ పథకాలు అందకపోతే సమగ్రంగా విచారించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. 2019 నుండి జగన్మోహన్ ని ప్రభు త్వంలో ఆర్థికంగా బలపడిన వారు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని 2024లో మళ్లీ ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నామన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామన్నారు. మీరు ఆశీర్వదించి సర్వేపల్లి నియోజకవర్గంలో మంత్రిగా ఎమ్మెల్యేగా కాకుండా మీ ఇంటి బిడ్డగా మీ సొంత మనిషిగా సేవలందిస్తానని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్ర మంలో జడ్‌పిటిసి చిట్ట మూ రు అనితమ్మ, ఎంపీపీ వజ్ర మ్మ, వైస్ ఎంపీపీ వెంకటర మణారెడ్డి, సర్పంచ్ కంచి పద్మమ్మ , ఎంపీటీసీ రాజేశ్వరి, చిటమూ రు అజయ్ కుమార్ రెడ్డి , ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి, దాసరి భాస్కర్ గౌడ్, ఎంపీటీసీ వెంకటసుబ్బయ్య యాదవ్, కాగితాలపూరు సర్పంచ్ ఏడుకొండలు, గుండాల ఆదినారాయణ రాంచంద్రారెడ్డి, జనార్దన్ రెడ్డి,అడపాల శివకుమార్ రెడ్డి, జెట్టి సురేందర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, మహేంద్ర వర్మ గుంజి రమేష్ , అధికారులు తహశీల్దారు శివకృష్ణ ఎంపీడీవో వెంకటేశ్వర్లు డి చంద్రశేఖర్, హౌసింగ్ ఏఈ రవికుమార్ ,ఏవో జహీర్ భాషా, విద్యుత్ ఎఈ రవి కుమార్,ఏపీఓ రాజమ్మ, ఏపిఎం వనజాక్షి, అంగన్‌వాడీ సూపరు వైజర్ రమణమ్మ , వీఆర్వో నాగార్జున్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ రమణ, సచి వాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారథులు, మండల వ్యాప్తం గా వైసిపి నాయకులు, కార్యకర్త లు, అభిమానులు పాల్గొన్నారు.